# ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 08 ఏప్రిల్ ,2024,పేజీలు 04










## షడ్రుచుల నూతన సంవత్సరాది ఉగాది

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

షడ్రుచుల సంవత్సరాది ఉగాది పండుగను ఘనంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా సాహితీ సంరక్షణ సమితి, సంగీత సాహిత్య సుధా వాహిని సంయుక్తంగా నిర్వహించిన ఉగాది స్వాగత కవి సమ్మేళనం కార్యక్రమానికి ఉభయ సంస్థల అధ్యక్షులు దండ నాయకుల వామన్ రావు, డా. దాసరి శ్రీనాథ్ గౌడ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడం, ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కవులు, క్రాంత దర్శకుల పాత్ర ఎనలేనిదని అన్నారు. సమాజంలో జరుగుతున్న దృశ్యాలను తనదైన శైలిలో దర్శించి, విశ్లేషించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించే అద్భుతమైన కళ నైపుణ్యం గల కవులు ఎందరో ఉన్నారని, తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. బాల్యంలో తెలుగు కవితలు రాయడం అలవాటు ఉందని, తెలుగు పండితుల సాహితీ గోష్టిలో పాల్గొనే వాడినని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాహితీ సంరక్షణ సమితి,సంగీత సాహిత్య సుధా వాహిని సంస్థల సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో శతావధాని డా.ఎం.వి.పట్వర్ధన్, యువ కళా సమితి అధ్యక్షుడు బోనగిరి రాజరెడ్డి, సంస్థల ప్రధాన కార్యదర్శులు అల్లాడి శ్రీనివాస్, దుర్గం రాజేశం గౌడ్, అడ్డగూరి శ్రీలక్ష్మి, దాసరి పద్మ, రాగావధాని పొనకంటి దక్షిణామూర్తి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులు పాల్గొన్నారు.



## ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షుడిగా వాడేకర్ లక్ష్మణ్ నియామకం

**భైంసా,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన వాడేకర్ లక్ష్మణ్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్మల్స్ఫూర్తి జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు.గత రెండు సంవత్సరాలుగా ఇంపాక్ట్ స్ఫూర్తి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ కార్యక్రమలు నిర్వహించారు.ఆయన చేసిన సేవలను గుర్తించిన ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర రావు,శ్యాం రాథోడ్ ఎక్స్యూటివ్ డైరెక్టర్ స్ఫూర్తి ఇన్చార్జి వీరిని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి అధ్యక్షుడిగా నియమించారు.ఈ క్లబ్ లో నిర్మల్ జిల్లా లో 21 మంది ఉన్నారు.క్లబ్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ ఇస్తారు.అలాగే అనేక సేవా కార్యక్రమాలు,లీడర్షిప్ ట్రైనింగ్,కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనింగ్,బిజినెస్ ట్రైనింగ్,ఇంటర్వ్యూ స్కిల్స్,ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ టిప్స్,నాయకత్వ లక్షణాలు పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నారు.వీరితో పాటుగా మరికొంత మందిని స్ఫూర్తి క్లబ్ లో నియమించారు.వీరితో పాటు ఏ.సాయినాథ్ సెక్రటరీ,జి.సాయినాథ్ ట్రెజరీగా ఎన్నుకున్నట్లు గంప నాగేశ్వర రావు ఆన్లైన్ లో నియామక పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా వాడెకర్ మాట్లాడుతూ ఈ అధ్యక్ష పదవి చాలా భాద్యతలు ఇవ్వడం జరిగిందని అన్నారు.అలాగే ఏటువంటి సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నాను అని చెప్పారు.అలాగే యువత మత్తు పదార్థాలలో కూరుకుపోకుండా వారిలో మానసిక స్థైర్యాన్ని పెంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్యాం రాథోడ్ స్ఫూర్తి ఇన్చార్జి ,డా. జాడే భీంరావు డిగ్రీ కళాశాప్రిన్సిపల్, నిర్మల్,ఏ.సాయినాథ్,జీ,సాయినాథ్,దుగ్గేఅనిల్, ఎస్.సూర్యకాంత్,విజయ,సంధ్య,తోట లక్ష్మన్,శ్రీకాంత్ క్లబ్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు .

## ఇళ్ళ స్థలాల కోసం ముధోల్ మాజీ ఎమ్మెల్యే కు వినతిపత్రం



**ముథోల్,ఏప్రిల్ 7 సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ మండలానికి చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఇళ్ల స్థలాల కేటాయింపు కొరకు ఆదివారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణ రావు పటేల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల ప్రింట్ అండ్ మీడియా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షుడు మురళీ గౌడ్, ముధోల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ రామ్ చందర్ రెడ్డి, ఓం ప్రకాష్ లడ్డా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అట్టల్ దేవిదాస్, మీడియా సభ్యులు మల్లేష్, శరత్, పవన్, రమేష్, సునీల్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరని దళిత రాజకీయ ఆకాంక్షలు



**మందమర్రి టౌన్, ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్.**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో దళిత రాజకీయ ఆకాంక్షలు నెరవేరటం లేదని, దళిత నాయకులను రాజకీయంగా ఎదగనీయకుండా దళిత కుటుంబానికే చెందిన వివేక్ కుటుంబం కుట్ర చేస్తుందని పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడారం శివసాయి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ నేతకాని మహర్ ఐక్యవేదిక, ప్రజా సంఘాల నాయకులు గోమసే శ్రీనివాస్ ను ఘనంగా శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మాదిగ, నేతకానీ, మాల సామాజిక వర్గాల నాయకులను ఎదగ నీయకుండా వివేక్ కుటుంబం చేస్తుందని ఆరోపించారు. కుటుంబ పాలన అని ప్రశ్నించిన గడ్డం వివేక వెంకట్ స్వామి పెద్దపల్లి పార్లమెంట్ లో కుటుంబ పాలన ఏర్పాటు చేసుకుంటున్నాడన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మాదిగ, నేతకాని, మాల సామాజిక వర్గాలకు చెందిన నాయకులు లేరా అని, తన కొడుకు గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి ఎంపీ టికెట్ తెప్పించుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఆలోచించాలని, భాజపా కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల ఇంచార్జ్ లు దుర్గం అశోక్, కొయ్యల హేమాజీ, నేతకానీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కారి రాజమల్లు, నాయకులు దుర్గం రాజేష్, బండారి కనకయ్య, సెగ్యం రాజేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాదిగ, నేతకానీ, ప్రజాసంఘాల నాయకులు నాయకులు సునర్కార్ రాంబాబు, పొట్టాల నాగరాజు, దుర్గం రవీందర్, దుర్గం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ భాదితులకు మెరుగైన సేవలను అంధించేదుకు సైబర్ వారియర్స్

### - పోలీస్ స్టేషన్ వారిగా సైబర్ వారియర్స్ కు ఫోన్స్, సిమ్స్ పంపిణీ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, అదనపు డి.జి.పి. శిఖా గోయల్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పోలీసు స్టేషన్‌లలో సైబర్ వారియర్స్‌ను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక ఫోన్స్, సిమ్స్ అందించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే గాని, లేదా ఎన్‌సిఆర్పీ పోర్టల్ ద్వారా గాని ఫిర్యాదు నమోదు చేసుకున్న అనంతరం వారి యొక్క అప్లికేషన్ స్టేటస్‌ను తెలుసుకోవడానికి తిరిగి 1930 కాల్ చేసిన వెంటనే తమ ఏరియా లో గల సైబర్ వారియర్‌కు సులువుగా ఫోన్ కనెక్ట్ అయి తమ అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవడానికి వీలుంటుందని అన్నారు. సైబర్ నేరానికి గురైన బాధితులు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సమాచారాన్ని ఇవ్వగలిగితే,అంత త్వరగా నేరాన్ని నియంత్రించడానికి వీలవుతుంది,ఆలస్యం అయితే పరిస్థితి జటిలంగా మారుతుంది. సైబర్ వారియర్స్ ఏం చేస్తారంటే సైబర్ నేరాలకు సంబంధించి ఎలాంటి కేసులు ఉన్నా ఈ సైబర్ వారియర్స్‌ను సంప్రదిస్తే వారు ఎన్‌సిఆర్పీ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేస్తారు. ఇదే సమయంలో ఇప్పటికే నమోదైన కేసుల ప్రస్తుత పరిస్థితిని బాధితులకు ఎప్పటికప్పుడు అందిస్తారు. ఎవరైనా 1930 కాల్ చేసిన అక్కడి నుంచి బాధితులు ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలోని సైబర్ వారియర్స్ కు సమాచారం చేరుతుంది, వారే కాల్ చేసిన వారికి అవసరమైన విషయాలు తెలియజేస్తారు.జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## నంది పురస్కారాలు అందుకున్న నిర్మల్ వాసులకు ఎమ్మెల్యే సన్మానం



**నిర్మల్ ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో ప్రేమతో నాన్న ఉత్తమ లఘు చిత్రానికి గాను దర్శకుడు, డాక్టర్ వేణుగోపాలకృష్ణ, ఉత్తమ నటి గాను సుహాసిని ఎంపికై నిర్వాహకుల చేతుల మీదుగా నంది పురస్కారాలను అందుకున్నారు. నంది పురస్కారాలు అందుకున్న వీరిని ఆదివారం నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ బిజెపి నాయకులు ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

### ఈ నెల 14న అయ్యప్ప విష్ణు పూజ కార్యక్రమం

**నిర్మల్ ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి సంవత్సరం శబరిమలై అయ్యప్ప ఆలయంలో నిర్వహించే విష్ణు పూజ తరహాలో నిర్మల్లో ఏప్రిల్ 14న నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో 14న విష్ణు పూజ కార్య క్రమానికి అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం రాత్రి 7 గంటలకు మహా పడిపూజ ఉంటుందని తెలిపారు.



## బిఆర్ఎస్ నాయకులు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



**జైనూర్ ఏప్రిల్07 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలం నుండి భారీ ఎత్తున ముఖ్య నాయకులు ఆదివారం శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జైనూర్ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శేక్ రషీద్, నాయకులు మరుసుకోల సుదర్శన్, షేక్ షకీల్, మోహియొద్దీన్, బుతాలే కిరణ్, మార్చుకోలా దేవా, సయ్యద్ అలిమొద్దిన్,సయ్యద్ సాబిర్ లను మంత్రి సీతక్క పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, ఎంపీ అభ్యర్థి సుగుణక్క, నియోజక వర్గ ఇంచార్జీ శ్యామ్ నాయక్, జైనూర్ మండల పార్టీ అధ్యక్షుడు షేక్ ముఖీద్ లు ఉన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పెంచాల శ్రీధర్




**నస్పూర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నస్పూర్ లోని మూన్ లైట్ బాక్ఎట్ హాల్ లో నిర్వహించారు. ఈ ఎన్నికలలో అసోసియేషన్ అధ్యక్షులుగా సాధన గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పెంచాల శ్రీధర్, కార్యదర్శి గా తండ్ర శ్రీనివాస్, కోశాధికారిగా తూర్పాటి వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో అబ్జర్వర్లు రాష్ట్ర హ్యాండ్బాల్ అసోసియేషన్ బి.విష్ణు వర్ధన్ , డిస్ట్రిక్ట్ ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు ఈ .మారయ్య, డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి , కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రాంచందర్, కార్యవర్గ సభ్యులు గడ్డం సాయి కుమార్, శీలం సాయి కుమార్, రాంపురం నరేష్, ప్రేమసాయి, కౌశిక్ రావు, రేవెల్లి మహేష్, సంధ్య, జిల్లా హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కోసమే కార్డన్ సెర్చ్

### -శ్రీరాంపూర్ ఎస్ఐ ఎం.సంతోష్

**నస్పూర్, ఏప్రిల్ 07, సూర్య మేజర్ న్యూస్:**

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందని శ్రీరాంపూర్ ఎస్ఐ ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ కాలనీ లో సిఆర్పిఎఫ్ సహాయంతో శ్రీరాంపూర్ ఎస్ఐ, పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎలక్షన్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి కాలనీలో వాహనాల పత్రాలను తనిఖీ చేశారు. అనంతరం కాలనీ వాసులతో



మాట్లాడారు. ఎన్నికలపై వివరించారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగపరచుకోవాలని కోరారు. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి సూచించారు.

### శాంతి భద్రతలపై పోలీసుల అవగాహన సదస్సు

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్:**

ప్రజల రక్షణ కోసం పోలీసు వ్యవస్థ పని చేస్తుందని పోలీసుల ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని కృష్ణ కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్సై ఎం. సంతోష్ మాట్లాడుతూ వాహనాలకు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. సరైన పత్రాలు లేని ఎనిమిది ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోల గుర్తించినట్లు తెలిపారు. కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపించినచో పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తెలియని నంబర్ల నుండి ఫోన్లు వస్తే వారికి తమ సొంత సమాచారాన్న తెలుపరాదని అన్నారు. ఎవరైనా ఇబ్బందుల్లో



ఉంటే పోలీసులకు సమాచారం అందిస్తే తక్షణమే సహాయం చేయడానికి పోలీసులు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ పోలీస్ సిబ్బంది ఆకుల సత్తయ్య, ముత్యాల సంపత్, గోపతి శ్రీనివాస్, బాలకృష్ణ, గంగాధర్, వెంకన్న సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

## సారంగపల్లిలో చలివేంద్రం ఏర్పాటు

**మందమర్రి, ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్.**

పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని బాట సారుల దాహార్తి తీర్చేందుకు మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలోని క్రీడా మైదానం సమీపంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వేసవి కాలం ఎండ తీవ్రత పెరిగిన దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇటువంటి ప్రదేశంలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, మానవ సేవే మాధవ సేవ అని పాదచారులు వీరు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎగుడ రాయమల్లు, ఆర్ కమల్ మనోహర్ రావు, ఆసంపల్లి రాజయ్య, పెద్దపెల్లి సత్యనారాయణ, ఎండి తాజుద్దీన్, ఎండి అబ్బు, కాసర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## తాత్కాలిక బస్టాప్ ఏర్పాటు కొరకు స్థలంలో పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం.




**ఖానాపూర్ రూరల్ ఏప్రిల్ 7 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణం విద్యానగర్ కాలనీలో తాత్కాలిక బస్ స్టాప్ నిర్మాణం కొరకు స్థలమును పరిశీలించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని విద్యానగర్ కాలనీలో తాత్కాలిక బస్ స్టాప్ ఏర్పాటుకు స్థలం పరిశీలించామని, గత కొన్ని సంవత్సరాల నుండి పట్టణంలో జరిగిన రోడ్డు వెడల్పు పనులలో బస్ స్టాప్‌ను తొలగించగ అప్పటినుండి ప్రజలకు బస్ స్టాప్ లేక ఇబ్బందులకు గురవుతున్నారని, అందుచేతనే తాత్కాలిక బస్టాప్‌ను ఏర్పాటు చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాయకులు జన్నారపు శంకర్, నాయిని సంతోష్ , పరిమి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పరిశీలకులుగా మతిన్


ALL INDIA CONGRESS COMMITTEE
(MINORITY DEPARTMENT)



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్మల్ అసెంబ్లీ పరిశీలకులుగా జిల్లా కేంద్రానికి చెందిన ఎం. ఏ మతిన్ నియమితులయ్యారు ఈ మేరకు ఆదివారం ఎఐసీసీ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్, తెలంగాణ ఇన్చార్జ్ ఫర్హాన్ అజ్మీ నియమాంకలను ప్రకటించారు. ఈ సందర్భంగా మథిన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుగుణ విజయం కోసం నిర్మల్ నియోజకవర్గంలో బూత్ స్థాయి నుంచి కార్యకర్తలను సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని పేర్కొన్నారు.

## న్యూ వెల్మల్ అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సోన్, ఏప్రిల్ 7 సూర్య మేజర్ న్యూస్:**

మండలం లోని న్యూ వెల్మల్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులను ఆదివారం సంఘ పెద్ద మనుషుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులుగా కొండా రవి, ఉపాధ్యక్షులుగా తలారి ప్రణయ్, కోశాధికారిగా రాచకొండ వినోద్ , సంయుక్త కార్యదర్శిగా గోలి శేఖర్, శాశ్వత సలహాదారులుగా మెట్టు అమృతయ్య, ఏలుగు రాజలింగం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## అనాదలైన చిన్నారులకు
# మిత్రుల బృందం చేయూత

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్.**

తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ఓజ్జ హార్దిక్(7), కార్తీక్(5) చిన్నారులకు మందమర్రి పట్టణ మిత్ర బృందం అందరూ కలిసి వారికి ఆదివారం 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ సమీపంలో నివాసం ఉండే ఓజ్జా భూమక్క ఇటీవల మరణించగా గతంలోనే ఆమె భర్త ప్రమాదవశాత్తు



మరణించడంతో చిన్నవయస్సులోనే వారి ఇరువురు పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన వారి కుమారులైన హార్దిక్, కార్తీక్ లకు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్.**

ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో రోడ్డు ప్రమాదానికి గురై, చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మందమర్రి పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. మందమర్రి పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం రామకృష్ణాపూర్ ఓసిపి లో ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగి పాయం వెంకటేశ్వర్లు(53) శనివారం తన విధులు ముగించుకుని, మందమర్రి సిగ్నల్



ప్రాంతానికి తన సొంత పని నిమిత్తం వెళ్లి తిరిగి తన ఇంటికి వెళుతుండగా రామన్ కాలనీ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద తను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోగా తలకు బలమైన గాయమైందని, వెంటనే అతన్ని అంబులెన్స్ ద్వారా సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వెంకటేశ్వర్లు శనివారం రాత్రి మృతి చెందారని తెలిపారు. మృతుని భార్య పాయం చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## విషు పూజా కార్యక్రమానికి భక్తులు తరలిరావాలి

**నిర్మల్ ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో ఈ నెల 14వ తేదీన విషు పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు బద్రి శ్రీనివాస్, కనపర్తి విఘ్నేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. స్థానిక గాంధీచౌక్ లోని మురళీకృష్ణ ఆలయం వద్ద 14వ తేదీన మధ్యాహ్నం అన్నదానం, రాత్రి 7 గంటలకు మహా పడిపూజ ఉంటుందనీ పేర్కొన్నారు. కార్య క్రమానికి అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు.



## శిశు మందిర్ పాఠశాల కు 50 వేలవిరాళం



**గుడిహత్నూర్: ఏప్రిల్, 7 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణ కోసం ఆదిలాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు బజరంగ్ అగర్వాల్ రూ.50000/- విరాళం అందజేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరై భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే పాఠశాలలు బాగుంటేనే మన సమాజం బాగుంటుందని అన్నారు. అందుకోసమే పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా విరాళం అందించానన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో ఈ పాఠశాల మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శిశుమంది పహారీ గోడ కు మాజీ సర్పంచ్ రవి నాయక్ 10,000 రూపాలు విరాళంగా అందించారుఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి అంకతి రవీందర్ , పాఠశాల కార్యదర్శి మంగనాలే బాలాజీ, పాఠశాల కోశాధికారి ఛాయా, పాఠశాల సభ్యులు గిత్తే భరత్, పిఎసిఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, శంభాజీ చాటే, రావణ్ ముండే, నీలకంఠ్ అప్పా,పాఠశాల ప్రధానాచార్యులు కొండా రమాదేవి , సహ ఆచార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి గొడం నాగేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
### -ఎమ్మెల్యే పాయల్ శంకర్

**నేరడిగొండ ఏప్రిల్ 7సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో నిర్వహించిన బిజెపి విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని విమర్శించారు .రాష్ట్రంలో బారాస మునిగిపోయే నావ అని అన్నారు. మరోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. మళ్లీ మన ప్రధాని నరేంద్ర మోడీ అవుతారని అన్నారు. కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఈసారి 400 పార్లమెంట్ స్థానాలను గెలవబోతుందని జోస్యం చెప్పారు. మన బిజెపి అభ్యర్థి అయిన గోడం నాగేష్ భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మండల స్థాయి బిజెపి నాయకులకు కార్యకర్తలకు కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు సీనియర్ నాయకులు మస్తపురి అశోక్, ఓబీసీ నాయకులు గట్టు నారాయణ, మండల ప్రధాన కార్య దర్శులు సాబ్లె సంతోషింగ్ సోలంకి ,ప్రతాప్ ,బట్టు ప్రవీణ్ ,నాయకులు రాములు ,పరుశురాం ,భీంరావ్, నవీన్ ,కమల్ సింగ్ ,దేవేల్ సింగ్ ,రవి ,జమీర్ ,అశోక్ , రంజిత్, గంగాధర్, లక్ష్మణ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

## అనాథ ఆశ్రమం కు ఎస్ బి ఐ సహకారం



**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 7,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణం శ్రీ శ్రీ నగర్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయం అనాథ,పిల్లల వృద్ధాశ్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోటి బ్రాంచ్ హైదరాబాద్ వారి సహకారంతో సి.ఎస్.ఆర్ నిధుల నుండి రూ.75,000/- వేల విలువ గల నిత్యవసర సరుకులను,లక్ష రూపాయల విలువ గల రెండు కంప్యూటర్లను మంచిర్యాల జిల్లా శాఖ రెడ్ క్రాస్ సొసైటీ అనాథ ఆశ్రమానికి ఆదివారం మంచిర్యాల మెయిన్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ అలోక్ శర్మ చేతుల మీదుగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ బ్రాంచ్ మేనేజర్ అలోక్ శర్మ మాట్లాడుతూ సి. ఎస్.ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల నుండి రూ.75,000/- వేల విలువగల నిత్యవసర వస్తువులను,లక్ష రూపాయల విలువగల రెండు కంప్యూటర్లను హైదరాబాద్ బ్రాంచ్ వారు పంపించడం జరిగిందని,దానిని ఈరోజు రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగినదని తెలియజేశారు,వారు అనాథ ఆశ్రమం మరియు వృద్ధుల ఆశ్రమ్మని సందర్శించి రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు అందిస్తున్న సేవలను అభినందించారు,భవిష్యత్తులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి వారి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్,జిల్లా కోశాధికారి కే. సత్యపాల్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్,అనాథ,వృద్ధుల ఆశ్రమం ఇన్చార్జ్ బుద్ధినేని సత్యనారాయణ రావు,రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్,ఆశ్రమం కేర్ టేకర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ నాణ్యమైన వైద్యం అందించడం మా సంకల్పం

.....డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్



**కాగజ్ నగర్, ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కాగజ్ నగర్ మండలం ఈస్గాం నాబ్రాల్ నగర్ లోని వేద మందిర్ వద్ద ఆదివారం కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో 300 మంది వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో పేద , మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు.ఈ వైద్య శిబిరంలో వైద్యులు, రోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేరమెరి మండలంలో ఫ్లగ్ మార్చ్

**జైనూర్ ఏప్రిల్07 సూర్య మేజర్ న్యూస్**

కేరమెరి మండలంలో జిల్లా ఎస్పీ సురేశ్ కుమార్ ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్రబలగాలతో కలిసి ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య. సిఆర్పి డివైఎస్పి రాకేష్ వాంఖేడి సిఐ శ్రీనివాస్.కేరమెరి ఎస్ఐ గుంపుల విజయ్ గార్ల ఆధ్వర్యంలో మోడి, జెరీ గ్రామాలలోని ప్రధాన రహదారులతో పాటు వీధుల గుండా కవాతు నిర్వహించారు .ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని సూచించారు.చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే



చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల కోడ్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు.అనుమానిత వ్యక్తులు కనబడితే సమాచారం అందించాలన్నారు.యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించడం,నేరాలు నిర్మూలించేందుకే ఈ కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ బలగాలు.పోలీస్ అధికారులు.పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలి

**కడెం,ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో గత కొద్ది సంవత్సరాల క్రితం కొత్తగా ఏర్పాటైన అన్ని మండలాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని



ఐఎఫ్టియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల నూతన మండలాలను ఏర్పాటు చేయడం హర్షనీయమైనప్పటికీ , ఆయా నూతన మండలాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయకపోవడంతో పెంబి లాంటి మారుమూల మండలాల నుండి విద్యార్థులు ఇంటర్ లాంటి ఉన్నత చదువులకు దాదాపు 25 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసిన పరిస్థితులు వస్తున్నాయన్నారు. కావున ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన అన్ని మండలాలలో వృత్తి, విద్య కోర్సులతో కూడిన జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి



**బెజ్జూర్,ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్ నియోజకవర్గ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న కాగజ్నగర్ పట్టణంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకల సంధర్భంగా నిర్వహించనున్న ఉత్సవ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ అధ్యక్షులు కుడుక శ్రీనివాస్,డోంగ్రె సునీల్ అన్నారు.కమిటీ సభ్యులు నియోజక వర్గంలోని దహెగాం,పెంచికల్ పేట మరియు ఆయా మండలాల్లో పర్యటించిన సందర్భంగా ఆదివారం బెజ్జూర్ మండల కేంద్రానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని బుద్ధ విహార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున ఆయా మండలాల్లోని ఆయా గ్రామాల్లో జయంతి ఉత్సవాలను ఉదయం పూట ముగించుకొని కాగజ్నగర్లో చేపట్టనున్న భారీ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాగజ్నగర్లో ఆయా మండలాలనుండి వచ్చిన ఉపాసిక,ఉపాసకులకు అన్ని వసతులు కల్పించనున్నట్లు వారు తెలిపారు.అనంతరం చింతలమానెపల్లి,కౌటాల,సిర్పూర్(టి) మండలాల మీదుగా కాగజ్నగర్కు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు పర్సవెంకటేశ్,కదారి శ్రీనివాస్,చల్లూర్కార్ లింగయ్య,కోశాధికారి జాడి శివరాం,సలహాదారులు రత్నం శ్రీకాంత్,సదాశివ్,మండల కమిటీ సభ్యులు కుమ్మరి పోశన్న,దుర్గం దేవాజి పాల్గొన్నారు.

## మల్లన్న బోనాలకి హాజరైన ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థి

**కడెం,ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని కల్లెడ గ్రామంలో గ్రామస్తులు మల్లన్న దేవాలయం వద్ద మల్లన్న బోనాలని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మరియు పార్లమెంట్



అభ్యర్థి ఆత్రం సుగుణక్క ఈ కార్యక్రమమునకు హాజరై,మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థికి ఆలయ కమిటీ వారు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ , గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తుల వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూపం దాల్చిన భానుడు నిర్మానుష్యంగా మారిన జాతీయ రహదారులు

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 7, సూర్య మేజర్ న్యూస్**

పెరుగుతున్న ఎండలు ప్రజలను గడప దాటనివ్వడం లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి గరిష్టంగా 44 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పెరిగిన ఎండలతో ప్రజలు బయటకు వెళ్లడం లేదు.ఆదివారం సెలవు దినం కావడం అందరూ ఆహ్లాదంగా ఆనందంగా సరదాగా మార్కెట్ లో, పిల్లలు పార్కులలో ఆటపాటలతో ఆటస్థలాలలో గడపాల్సింది పోయి ఎండలు మండిపోతుండడంతో ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు దీంతో జాతీయ రహదారులు నిర్మానుష్యంగా మారాయి.

